వార్త
02 Jul 2025 - Page 2

# బ్యాంకులో జన సురక్ష వలన ఎన్నో ప్రయోజనాలు




**లక్కిరెడ్డిపల్లి, జూలై 1; ప్రభాతవార్త**

బ్యాంకులో జన సురక్ష వలన ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు అని లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు మంగళవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో జన సురక్ష పథకం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ జన సురక్ష పథకం గురించి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని దీనివలన పీఎం ఎస్బి వై పి ఎం జె జె బి వై మరియు ఏపీ వై వంటి అనేక విషయాలు మీద జన సురక్ష వలన తెలుసుకోవచ్చు అన్నారు. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మొబైల్ ఫోన్లో వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు బిట్స్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ పవన్ కుమార్ మాట్లాడుతూ బడ్జెట్ ప్లానింగ్ గురించి నామిని విషయాలు డిజిటల్ ట్రాన్సాక్షన్ వివరించారు లక్కిరెడ్డిపల్లె స్టేట్ బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ మాట్లాడుతూ జన సురక్ష వల్ల అకౌంటు ఎలా చేయాలి? ఎలాంటి లబ్ధి పొందాలి అన్న విషయాలు పై విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి డిజిటల్ ట్రాన్సాక్షన్ కౌన్సిలర్ ప్రభాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.